క్లుప్తంగా

సెల్‌టవర్ తొలగించాలని ఆందోళన



ఉడతలపల్లిలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

చండూరు : మండలంలోని ఉడతలపల్లిలో నూతనంగా సెల్‌టవర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామస్తులు ధర్నా చేశారు. కనగల్– మాల్ ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా కంప చెట్లు వేసి బైఠాయించారు. సెల్‌టవర్ నివాసాలకు సమీపంలో ఉన్నందున అనేక అనర్థాలు కలుగుతుయన్నారు. గంటకు పైగా రోడ్డుపై ఆందోళన చేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని వారికి నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు. నిర్వాహకులు సెల్ టవర్ కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కావలి మంగమ్మ ప్రసాద్, బొమ్మరగొని లక్ష్మయ్య, రాజు, కావలి శ్రీను, శ్రీశైలం, మెరుగు వెంకన్న, నరసింహ, రామచంద్రం, మారగోని రాజు, కారింగు నరసింహ, కావాలి వెంకన్న, రామలింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలి



కేతేపల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కేతేపల్లి: బీజేపీకి ఓటు వేసి దేశ ప్రధానిగా మరోసారి మోదీకి అవకాశం ఇవ్వాలని బీజేపీ జిల్లా నాయకుడు తాడోజు నర్సింహాచారి కోరారు. భువనగిరి నియోజకవర్గ లోక్‌సభ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం బీజేపీ నాయకులు కేతేపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అయితగోని అనిత, ఎ.శేఖర్, మధు, సమ్మెట విజయలక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



నల్లగొండలో శ్రీదేవిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న యువకులు, మహిళలు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని 48వ వార్డులో పలువురు యువకులు, మహిళలు సోమవారం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పల్లెర్ల సాయితరుణ్, రాజు సింహారెడ్డి , సంతోష్, సురేష్, నిఖిల్, సైదులు, సతీష్ , సాయి వర్మ, వరుణ్, శివ, అఖిల్, రామ్, రమేష్, లావణ్య, భవాని, స్వాతి, కుమారి, విజయలక్ష్మి, నర్మదా, సంధ్య, పింకీ తదితరులు ఉన్నారు.

అంజిరెడ్డి జీవితం ఆదర్శనీయం



అంజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు

రామగిరి (నల్లగొండ): అంజిరెడ్డి జీవితం ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం నల్లగొండలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఏర్పాటు చేసిన పిన్నింటి అంజిరెడ్డి సంస్మరణ సభలో పలు వురు వక్తలు మాట్లాడారు. సరస్వతీ విద్యాపీఠమునకు సొంత వ్యవసాయ పొలం నుంచి ఐదు ఎకరాల భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. సంస్మరణ సభలో విద్యాపీఠ్ సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, నన్నూరిరామ్‌రెడ్డి, కాసం సత్యనారాయణ, నరేంద్రరావు, శివం విజయమోహన్, గోవింద్ సుధాకర్, మేడం ప్రభాకర్, దోసపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మునుగోడు: మునుగోడుకు చెందిన గోళి శ్రీధర్ ఇటీవల వడదెబ్బతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఏరేళ్ల సైదులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి మృతుడి కుటుంబ సభ్యులని పరామర్శించారు. శ్రీధర్ కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, ఎండీ అన్వర్, శిలువేరు సుదర్శన్, పందుల అశోక్, పందుల సంపత్, పాల్వాయి జితేందర్ రెడ్డి, ముచ్చపోతుల నర్సింహ, జడిగం సతీష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- కనగల్ మండల వ్యాప్తంగా 21ఐకేపీ, ఐదు పీఏసీఎస్ కేంద్రాల ఏర్పాటు
- 3,600 మంది రైతుల నుంచి 2,40,430 క్వింటాళ్ల ధాన్యం సేకరణ
- రైతులకు రూ.52.72 కోట్లు చెల్లింపు



కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని పరిశీలిస్తున్న డీపీఎం, ఏపీఎం (ఫైల్)

కనగల్ : మండల వ్యాప్తంగా యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. రైతులు పండించిన పంటను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మండల వ్యాప్తంగా 21ఐకేపీ, ఐదు పీఏసీఎస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొనుగోళ్లలో ఏలాంటి ఆటంకాలు లేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించారు.

నాలుగు వారాల్లోనే...

ఏప్రిల్ 1న మండల వ్యాప్తంగా ఐకేపీ కేంద్రాలను ప్రారంభించారు. నాలుగు వారాల్లోనే కొనుగోళ్లను పూర్తిచేసారు. బిల్లులను సకాలంలో రైతులకు చెల్లించడంలో అధికారులు సఫలీకృతం అయ్యారు. మండల వ్యాప్తంగా 21ఐకేపీ కేంద్రాల ద్వారా 3,600మంది రైతుల నుంచి 2,40,430క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించారు. క్వింటాల్ ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర రూ.2,203 చొప్పున రూ.52,96,6,800కోట్ల విలువ గల వరి ధాన్యాన్ని సేకరించారు. ఇందులో ఇప్పటికే రూ.52.71కోట్లు (99.52శాతం) రైతులకు చెల్లించారు. అదేవిధంగా కనగల్ పీఏసీఎస్ సెంటర్ ఆధ్వర్యంలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసి 60వేల క్వింటాళ్లకుపైగా ధాన్యాన్ని సేకరించి రైతులకు రూ.10కోట్లు జమ చేసారు. జి.యడవల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి 10వేల క్వింటాళ్లకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేసారు.

ఎండ తీవ్రత ఉన్నా...

ఈ సీజన్‌లో ఎండ తీవ్రత అధికంగా జిల్లా అధికారుల సూచనల మేరకు ఏపీఎం సంకు హరి సీసీలు, ఐకేపీ నిర్వాహకులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోళ్లను పూర్తిచేసారు. రైతులకు కూడా సకాలంలో బిల్లులను చెల్లించారు. ఏఈవోలు, రైతులు, హమాలీలు, ట్యాబ్ ఆపరేటర్లు అందరి సహకారంతో సకాలంలో కొనుగోళ్లను పూర్తిచేసి బిల్లులను వెంటనే చెల్లించినట్లు ఏపీఎం హరి తెలిపారు.

అందరి సహకారంతోనే..



“ మండల వ్యాప్తంగా ఈ యాసంగి సీజన్‌లో 21 ఐకేపీ కేంద్రాలను ఏర్పాటుచేసాం. జిల్లా అధికారుల ఆదేశాలను పాటిస్తూ, ఎండలు మండుతున్నా అన్ని రకాల సౌకర్యాలను కల్పించి తుగు జాగ్రత్తలు తీసుకున్నాం. 100శాతం మేర ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి ధాన్యం డబ్బులను జమ చేసాం. ఏలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్త పడ్డాం.

–ఏపీఎం సంకు హరి, కనగల్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మర్రిగూడలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ ఇన్‌చార్జిల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు వైఎస్సార్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మాదిరిగానే నేడు సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో కూడా అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్తా ఒక రాజగోపాల్‌రెడ్డి కావాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, పున్న కైలాష్‌నేత, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీపీ పాముల యాదయ్య, మేకల జగన్ రెడ్డి, పాల్వాయి అనిల్‌రెడ్డి, మాస చంద్రశేఖర్, కల్లెం జైపాల్‌రెడ్డి, మెండు దీపికారెడ్డి, చిట్యాల యాదగిరిరెడ్డి, వెంకటంపేట బాలయ్య, నక్క తిరుపతయ్య, తుమ్మల వరప్రసాద్, సిలివేరు విష్ణు, చిట్యాల రంగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురు..

మండలంలోని రాంరెడ్డిపల్లి, ఖుదాబాక్షపల్లి గ్రామాలకు చెందిన పలు పార్టీల కార్యకర్తలు సోమవారం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, రావుల రాములుగౌడ్, వడ్డె ముత్యాలు, సిరిపంగి శ్రీనివాస్, వడ్డె వెంకటేష్, పాగాకు రమేష్, వడ్డె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త అనే తారతమ్యం లేకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని పానగల్‌కు చెందిన 40 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో చేరిన సందర్భంగా వారు మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. కౌన్సిలర్ ఆలకుంట్ల మోహన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..

నల్లగొండ రూరల్: బీఆర్ఎస్ నాయకుడు, పీఏసీఎస్ గొల్లగూడ సొసైటీ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు సోమవారం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్‌ల సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు పల్‌రెడ్డివెంకట్‌రెడ్డి, గుండగోని యాదయ్యగౌడ్, నాగరాజు, ఈసం ఎల్లయ్య, వెంకటరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ముగ్గురు కౌన్సిలర్ల చేరిక



చిట్యాల : కౌన్సిలర్లకు కాంగ్రెస్ కండువాలు కప్పుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు సోమవారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, పదో వార్డు కౌన్సిలర్ శిలివేరు మౌనికాశేఖర్‌తో పాటు ఆరో వార్డు కౌన్సిలర్ పందిరి గీతారమేష్ ఉన్నారు. ఇంకా పార్టీలో చేరిన వారిలో నల్లా మహేందర్ రెడ్డి, చింతపల్లి భిక్షంతో పాటు మరికొందరు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

చామలను గెలిపించాలి

మర్రిగూడ: భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో శేఖర్, యాదయ్య, మల్లేష్, రాములు పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

కట్టంగూర్ : మాజీ ప్రజా ప్రతినిధులు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరెల్లి రామచంద్రయ్య కోరారు. సోమవారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మాజీ ప్రజా ప్రతినిధులకు పింఛన్ సౌకర్యం కల్పిస్తుందని తెలపారు. మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. సమావేశంలో గడుసు శంకర్‌రెడ్డి, దోమల శ్రీశైలం, గట్టిగొర్ల సత్తయ్య ఉన్నారు.

మతతత్వ బీజేపీని గద్దె దించాలి

- డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి



నల్లగొండ : మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ: మతతత్వ బీజేపీని గద్దె దించాలని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టాలను ఉల్లంఘిస్తూ పాలన సాగిస్తుందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ బుర్రిశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తాయని స్పష్టం చేశారు. రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎండీ హాషం, ,దండంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల్) : పార్లమెంటు ఎన్నికల్లో సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. గట్టుప్పల మండలం తేరట్‌పల్లిలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కట్ట నరసింహ, బండ శ్రీశైలం, బొట్టు శివకుమార్, పగిళ్ల శ్రీనివాసు, అచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్‌లోని 1, 9వ వార్డుల్లో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగమణి, కృష్ణ, శశికళ, గురుజ స్వరుప, సాకుంట్ల నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన కట్టంగూరు మండలం ఈదులూరు ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 బ్యాచ్ విద్యార్థులు

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే పేదలకు మేలు

- నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే పేదలకు మేలు జరుగుతుందని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సోమవారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి 32వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో భువనగిరి శివ, శ్రీనివాసరెడ్డి, సైదులుగౌడ్, అంజయ్య, పాషా పాల్గొన్నారు.

నల్లగొండలోని 30వార్డులో..

నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం నల్లగొండలోని 30వ వార్డులో కౌన్సిలర్ మారగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేస్తూ ఎంపీగా రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

కనగల్‌లో..

కనగల్ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ సునితాకష్ణయ్యగౌడ్, మాజీ కోఆప్షన్ హఫీజ్, నాయకులు నర్సింగ్ మురళీధర్‌గౌడ్, నర్సింగ్ లక్ష్మయ్యగౌడ్, నక్క వెంకన్న, రాయల శ్రవణ్, పెద్దులు తదితరులున్నారు.



నార్కట్‌పల్లిలో కూరగాయల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కేతేపల్లి: భువనగిరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా సోమవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు, వృద్ధులకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జటంగి ముత్తమ్మ, నాయకులు అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, బీరం జాన్‌రెడ్డి, బయ్యమ్ముత్తయ్య, జటంగి సైదులు, జటంగి మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

నకిరేకల్ : కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం నకిరేకల్‌లోని వడ్డెర కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ దశలవారీగా అమలు అవుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు యూసూఫ్, రియాజ్, నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

నకిరేకల్ : భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిలిటీలోని 2, 3 వార్డులో సోమవారం సాయంత్రం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చామల శ్రీనివాస్, 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, వడ్డెగోని నర్సింహ, జేరిపోతుల భారత్, రాదరపు భిక్షపతి, మట్టిపల్లి శ్రీనివాస్, రేగట్టే నర్సిరెడ్డి, రాంరెడ్డి, సత్తయ్య తదితరులు ఉన్నారు.



నల్లగొండలోని 30వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మారగోని నవీన్‌గౌడ్



కనగల్ : మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ తదితరులు



నకిరేకల్: వడ్డెర కాలనీలో ప్రచారం చేస్తున్న టీపీసీసీ నాయకుడు దైద రవీందర్

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని చెర్వుగట్టు , ఏపీ లింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, మల్గ బాలకృష్ణ, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కమ్మంపాటి వెంకటయ్య, దోనాల శంకర్‌రెడ్డి, పనసం వెంకటయ్య, గంధమల వెంకన్న, వెంకన్న, నర్సింహ తదితరులు ఉన్నారు.



నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చండూరులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

చండూరు: భువనగిరి లోక్‌సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొత్త పాటి సతీష్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భూతరాజు, వెంకన్న, రాంగోపాల్, పున్న సైదులు, ఎండి.గౌస్, రాపోలు జగదీష్, ఇడికోజు నాగరాజు, ఇరిగి రామన్న, భీమనపల్లి ముత్యం, భూతరాజు గిరి, అబ్దుల్, భూతరాజు వెంకన్న, సంకోజు శ్రీను పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయాలి

చండూరు(గట్టుప్పల్) : బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పున్న కిషోర్, కర్నాటి అబ్బయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

మర్రిగూడ : భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ఎన్నికల మండల ఇన్‌చార్జి మునుగాల నారాయణరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, అనంత రాజుగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, నాయకులు పానుగోటి విజయరామారావు, బచ్చు రామకృష్ణ, చెరుకు శ్రీరాములుగౌడ్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

శాలిగౌరారం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటువేసి గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో సోమవారం మండలంలోని అడ్లూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అయితగోని వెంకన్న, కట్ట వెంకట్‌రెడ్డి, చాడ హరీష్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, మామిడి సర్వయ్య, బోడ సర్వయ్య, అంజి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని సోమవారం రాత్రి ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.



శాలిగౌరారం : ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్థికసాయం అందజేత

చండూరు : చండూరు మండలం ఉడతలపల్లి గ్రామంలో ఆదివారం కురిసిన అకాల వర్షంతో పాటు పిడుగుపాటుతో రైతు హుస్సేన్‌కు చెందిన పాడి ఆవు మృతిచెందింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్, మాజీ ఎంపీపీ తోకల చంద్రకళావెంకన్న సోమవారం గ్రామానికి చేరుకొని బాధితుడిని పరామర్శించారు. తక్షణ ఆర్థికసాయంగా రూ. పదివేలు అందజేశారు. వారి వెంట ఉడతలపల్లి ఎంపీటీసీ కావలి మంగమ్మప్రసాద్, బీఆర్ఎస్ చండూరు టౌన్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, మాజీ సర్పంచ్ బొమ్మరగోని లక్ష్మయ్య, పులకరం రామచంద్రం, మెరుగు వెంకన్న, మారగోని రాజు, కావాలి యాదగిరి, రాజు, శ్రీశైలం, చిన్న లింగయ్య, శ్రీను పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మంత్రి ఆర్థికసాయం



కనగల్ : బాధిత కుటుంబాలకు నగదు అందజేస్తున్న గడ్డం అనూప్‌రెడ్డి తదితరులు

కనగల్: మండల పరిధిలోని జి.యడవల్లి గ్రామానికి చెందిన తలారి వెంకన్న, తలారి ఉషయ్య, టి.వెంకన్న ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి ఒక్కో కుటుంబానికి రూ.50వేల చొప్పున పంపిన నగదును సోమవారం కాంగ్రెస్ పార్టీ కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేసారు. బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొరివి శంకర్, లింగయ్య, రామకృష్ణ, వెంకటేశం, సైదులు, పోలె విజయ్‌కుమార్, అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు లేచిపోయిన ఇంటి పైకప్పు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని చిన్నాయిగూడెంలో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షానికి గ్రామానికి చెందిన పల్లె పూర్ణచందర్ ఇంటి పైకప్పు రేకులు లేచిపోయాయి. రూ.60వేల మేర నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.